సూర్యోదయ వార్త


తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల కోసం...

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి: 2 | సంచిక : 44 | మంగళవారం 10.11. 2026 | పేజీలు :4 | వెల: 2

రెండో విడత జనగణనకు షెడ్యూల్ ఖరారు!

- రెండో విడత జనాభా లెక్కింపునకు షెడ్యూల్ విడుదల
- జనవరి 10 నుంచి 24 వరకు స్వీయ నమోదుకు అవకాశం
- జనవరి 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు ఇంటింటి సర్వే
- మార్చి 1 నుంచి 5 వరకు తప్పులు, మార్పుల సవరణ
- 2027 మార్చి 1 అర్ధరాత్రి జనగణనకు ప్రామాణిక సమయం
- జీఓ 155 జారీ చేసిన ప్రభుత్వం.. అధికారులకు కీలక ఆదేశాలు



దేశవ్యాప్తంగా చేపడుతున్న ప్రతిష్టాత్మక 'జనగణన--2027'లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో రెండో విడత జనాభా లెక్కింపు నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అధికారిక షెడ్యూలును ఖరారు చేస్తూ విడుదల చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ కీలకమైన జీఓ నంబర్ 155ను జారీ చేసింది. కేంద్ర హోంశాఖ పరిధిలోని రిజిస్ట్రార్ జనరల్, సెన్సస్ కమిషనర్ కార్యాలయం అక్టోబర్ 30న విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉత్తర్వులను తెలంగాణ రాష్ట్ర గెజెట్‌లో పునఃప్రచురించింది.



పది జన్మలెత్తినా కేటీఆర్.. రేవంత్ కాలేడు!

కేటీఆర్‌కు గడ్డం వచ్చింది.. బుద్ధి ఎప్పుడొస్తుందో?

- పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నంత మాత్రాన పులి కాలేదంటూ ఎద్దేవా
- పాలమూరు అభివృద్ధిని పదేళ్లపాటు అడ్డుకున్నారని బీఆర్ఎస్‌పై విమర్శలు
- డిసెంబర్ నాటికి కొడంగల్‌కు కృష్ణా జలాలు తెస్తానని హామీ
- రూ.9 వేల కోట్లతో కొడంగల్‌ను విద్యా కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడి
- మోదీ, కేడీలనైనా ఎదుర్కొంటా..
- లగచర్ల సభలో సీఎం ఘాటు వ్యాఖ్యలు

హైదరాబాద్ సూర్యోదయ వార్త బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "కేటీఆర్‌కు గడ్డం రావడానికి 50 ఏళ్లు పట్టింది.. బుద్ధి రావడానికి ఇంకెన్ని ఏళ్లు పడుతుందో! గడ్డం మోకాళ్ల వరకు పెంచుకున్నా పది జన్మలెత్తినా రేవంత్‌రెడ్డి కాలేడు. రేవంత్ కావాలంటే గుండె ధైర్యం ఉండాలి. నమ్ముకున్న ప్రజల కోసం నిలబడే తెగువ ఉండాలి" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నంత మాత్రాన నక్క ఎప్పటికీ పులి కాలేదని ఎద్దేవా చేశారు. మూడు రోజుల కొడంగల్ పర్యటన ముగింపు సందర్భంగా లగచర్లలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. పాలమూరు ప్రాంత అభివృద్ధిని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు అడ్డుకుందని ఆరోపించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా



రాష్ట్ర అభివృద్ధికి కీలక కేంద్రంగా కొడంగల్


- పారిశ్రామిక, విద్య, వైద్య, సాగునీటి రంగాల అభివృద్ధికి సీఎం ప్రణాళికలు
- లగచర్ల రైతు బహిరంగ సభలో భట్టి విక్రమార్క

2

టపాసుల పేలుళ్లతో 60 మందికి కంటి గాయాలు


- సరోజినీ దేవి ఆస్పత్రిలో 60 ఓపీ కేసులు నమోదు
- 10 మంది ఇన్‌పేషెంట్లుగా చికిత్స.. ఎనిమిది మందికి శస్త్రచికిత్స
- బాధితుల్లో సుమారు 30 మంది చిన్నారులు
- ఇద్దరికి చూపు కోల్పోయే ప్రమాదం.. వైద్యుల హెచ్చరిక





అండాల విక్రయ దందాపై మహిళా కమిషన్ ఆగ్రహం

- 50 మంది యువతులు బాధితులుగా గుర్తింపు
- ఉద్యోగాల పేరుతో యువతులకు వల వేసిన ముఠా



ప్రైవేట్ పాఠశాలల్లో 'ప్రశస్త్' స్క్రీనింగ్ తప్పనిసరి

3 నుంచి 18 ఏళ్ల పిల్లల్లో అభ్యసన లోపాలు, దివ్యాంగత్వాల గుర్తింపు

రంగారెడ్డి కలెక్టర్‌కు జైలు శిక్ష!

- శిక్షతో పాటు రూ. 2 వేల జరిమానా
- కోర్టు ధిక్కరణ కేసులో హైకోర్టు తీర్పు





బియ్యం ధరలకు కళ్లెం

- రకాలను బట్టి గరిష్ట ధరలు ఖరారు
- బీపీటీ, కేఎన్ఎం కిలో రూ.66కు మించకూడదు
- ఆర్ఎన్ఆర్, తెలంగాణ సోనా ధర రూ.74గా నిర్ణయం
- హెచ్ఎంటీ, జేఎస్ఆర్ రకాల గరిష్ట ధర రూ.79
- అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌పై పీడీ యాక్ట్

షేక్‌పేట్‌లో వ్యభిచారం ముసుగులో డ్రగ్స్ దందా



బంగ్లాదేశ్ మహిళతో పాటు లివ్ ఇన్ పార్ట్‌నర్ అరెస్ట్

వివరాలు 3లో..

అంగీకారంతో విడిపోతున్నాం: పవన్ కల్యాణ్, అనా కొణిదెల

అమరావతి: ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్, ఆయన సతీమణి అనా కొణిదెల పరస్పర అంగీకారంతో విడిపోతున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు సోమవారం రాత్రి ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటన పూర్తి పాఠమిదీ..

మా జీవితంలో ఎంతో ముఖ్యమైన సమయాన్ని కలిసి గడిపిన తర్వాత పరస్పర అవగాహన, గౌరవంతో విడిపోవాలని నిర్ణయం తీసుకున్నాం. మా వైవాహిక జీవితం ముగిసినా, మేం మంచి స్నేహితులుగా ఉంటాం. మా చక్కని పిల్లలకు బాధ్యతాయుతమైన తల్లిదండ్రులుగా కొనసాగుతాం. మా పిల్లల సంతోషం, శ్రేయస్సు మాకు ఎల్లప్పుడూ ఉమ్మడి ప్రాధాన్యాలుగా ఉంటాయి. ఈ దశలో మమ్మల్ని మీరు అర్థం చేసుకుంటారని, సానుభూతితో వ్యవహరించాలని, మా వ్యక్తిగత గోప్యతను గౌరవించాలని కోరుకుంటున్నాం. మా ప్రయాణంలో వెంట నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు.

పట్నం నరేందర్‌రెడ్డిని బేషరతుగా విడుదల చేయాలి: కేటీఆర్

హైదరాబాద్: బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారని, ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. పార్టీ కార్యకర్త అంత్యక్రియలకు వెళ్తున్న ఆయన్ని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ నిరంకుశ వైఖరికి ఇది నిదర్శనమన్నారు. "పరామర్శించేందుకు వెళ్తున్న నాయకుడిని అరెస్టు చేయాల్సిన అవసరం ఏముంది? బాధిత కుటుంబానికి అండగా నిలవడం కూడా ఇందిరమ్మ రాజ్యంలో నేరమైందా? నిర్బంధాలతో ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేయడమే కాంగ్రెస్ పార్టీ పాలనగా మార్చుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు బీఆర్ఎస్ ఏమాత్రం భయపడదు. ప్రజల, కార్యకర్తల పక్షాన పోరాటం కొనసాగుతుంది. పట్నం నరేందర్‌రెడ్డిని ఎలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

పేరూరు ఎస్.ఐ అశోక్‌కు ఘన సన్మానం..

- ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయం..
- తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు..



వాజేడు, నవంబర్ 09 (సూర్యోదయ వార్త):

ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు పోలీస్ స్టేషన్ ఎస్.ఐ అశోక్‌ను తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.తెలంగాణ రాజ్యాధికార పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి బొల్లె రమేష్, వాజేడు మండల అధ్యక్షులు ముత్తేబోయిన ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్.ఐ అశోక్‌కు శాలువా కప్పి సత్కరించారు.గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఎస్.ఐ అశోక్ ప్రజలతో మమేకమై పనిచేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు గార విక్రమ్, పానేం నరేష్‌తో పాటు పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కెనరా బ్యాంకు ముందు డ్రైనేజీ దుర్వాసన..

- బ్యాంకుకు వచ్చే వినియోగదారులకు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు..
- ఏటూరు నాగారం. ములుగు జిల్లా. నవంబర్ 09



(సూర్యోదయ వార్త ములుగు జిల్లా ప్రతినిధి)

ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ ముందు డ్రైనేజీ మురుగునీరు పేరుకుపోవడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతుంది. బ్యాంకు పనుల నిమిత్తం వచ్చే వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పాడుతూ ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. పరిసరాల్లో అపరిశుభ్రతతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ అధికారులు. సిబ్బంది. వెంటనే స్పందించి. డ్రైనేజీ కాలువలు శుభ్రం చేసి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు..

15 ఏళ్ల రోడ్డు కష్టాలకు తెర..

- చింతలపాడుకు గ్రావెల్ రోడ్డు..
- మంత్రి సీతక్క చొరవతో గ్రామస్థుల చిరకాల సమస్యకు పరిష్కారం..
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా రోడ్డు ప్రారంభం...



ఏటూరునాగారం, నవంబర్ 09(సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చింతలపాడు గ్రామ ప్రజలు గత 15 సంవత్సరాలుగా సరైన రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో పాటు అత్యవసర సమయాల్లో కూడా గ్రామస్థులు అనేక అవస్థలు పడేవారు. ఈ సమస్యను మంత్రి సీతక్కదృష్టికి తీసుకెళ్లగా, ఆమె చొరవతో గ్రామానికి గ్రావెల్ రోడ్డు మంజూరైంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని చింతలపాడు గ్రామంలో నూతనంగా మంజూరైన గ్రావెల్ రోడ్డును జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్ సమక్షంలో ప్రారంభించారు. దీంతో సుమారు 15 ఏళ్లుగా రహదారి సౌకర్యం కోసం ఎదురుచూస్తున్న చింతలపాడు గ్రామ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరే దిశగా ముందడుగు పడింది. రహదారి సౌకర్యం కల్పించేందుకు కృషి చేసిన మంత్రి సీతక్క కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు...

ఆకినేపల్లి మల్లారంలో ధాన్యం ఆరబోతకు స్థలం కేటాయించాలి..

మంగపేట ఎంపీడీవో. బద్రు నాయక్‌కు

వినతి పత్రం అందజేసిన. రాజా మల్ల సుకుమార్ ..



మంగపేట. ములుగు జిల్లా. నవంబర్ 09- (సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా మంగపేట మండలం ఆకినేపల్లి మల్లారంలో రైతులకు వరి ధాన్యం ఆరబోసుకోవడానికి ఎకరం స్థలాన్ని కేటాయించాలని కోరుతూ సోమవారం మంగపేట ప్రజావాణిలో ఎంపీడీవో బద్రు నాయక్ కు రాజమల్ల సుకుమార్ వినతి పత్రం అందజేశారు. పండిన ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి గ్రామంలో సరైన స్థలం లేకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు..

ఏజెన్సీ ప్రాంతాల్లో విద్య వ్యవస్థను బలోపేతం చేయాలి

- ఏజెన్సీ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎన్ఎస్ఎఫ్ మహాధర్నా.
- విద్యార్థుల హక్కుల సాధన కోసం ఈ నెల 13న చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ఆందోళన
- ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్

పినపాక. కరకగూడెం నవంబర్ 09 (సూర్యోదయ వార్త)

ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్ జి ఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల నవంబర్ 13వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు ఎన్ జి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ మలిదశ ఉద్యమంలో 2009 నుంచి 2026 వరకు నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ కీలక పాత్ర పోషిస్తూ విద్యార్థుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన, పేద విద్యార్థులు అనేక విద్యా సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని



హాస్టల్స్,గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లో భవనాలు శిథిలావస్థకు చేరడం, సరైన మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. హాస్టళ్లలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడం లేదని, పౌష్టికాహార లోపం కారణంగా విద్యార్థులు రక్తహీనత వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండటంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. కొన్ని పాఠశాలల్లో ఒకే ఉపాధ్యాయుడు ఒకటి నుంచి ఐదో తరగతి వరకు బోధించాల్సిన పరిస్థితి నెలకొందని, దీంతో విద్యార్థుల విద్యాభివృద్ధికి తీవ్ర ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలకు మరమ్మతులు చేపట్టాలని, హాస్టళ్లలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, సింగిల్ టీచర్ పాఠశాలలకు అదనపు ఉపాధ్యాయులను నియమించాలని ఎన్ఎస్ఎఫ్ నాయకులు డిమాం డ్ చేశారు..ఈ సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 13వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు హైదరా బాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాకు విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యాసంస్థల ప్రతినిధులు, విద్యాభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి.. ఏజెన్సీ విద్యకు న్యాయం చేయాలి.. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలి.. ఇదే ఎన్ఎస్ఎఫ్ ప్రధాన లక్ష్యమని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గోగు సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జిమ్మిడి గోపాల్, బాడిషా సువాస్, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు జిమ్మిడి ప్రకాష్, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గోగు సాయి తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా తయారీ స్థావరాలపై పోలీసుల ఉక్కుపాదం..

- 9,600 లీటర్ల బెల్లం వాష్ ధ్వంసం,
- 30 లీటర్ల గుడుంబా స్వాధీనం,
- ముగ్గురు వ్యక్తులు అదుపులోకి తీసుకున్న పోలీసులు..
- వెంకటాపురం సిఐ. ముత్యం రమేష్ నేతృత్వంలో విస్తృత తనిఖీలు..

వెంకటాపురం. నూగూరు. ములుగు జిల్లా.

నవంబర్ 09 (సూర్యోదయ వార్త)

నిషేధిత గుడుంబా తయారీ, విక్రయాలపై ఉక్కుపాదం



మోపుతూ, సోమవారం ఉదయం నూగూరు వెంకటాపురం సీఐ ముత్యం రమేష్ నేతృత్వంలో ములుగు జిల్లా వెంకటాపురం మండలం రామచంద్ర పురం గ్రామ శివారులోని మూడు వేర్వేరు ప్రాంతాల్లో గుడుంబా తయారీ స్థావరాలపై పోలీసులు విస్తృతంగా దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో గుడుంబా తయారీ కోసం నిల్వ ఉంచిన 48 డ్రమ్ములలోని సుమారు 9,600 లీటర్ల బెల్లం వాష్‌ను ధ్వంసం చేయడంతో పాటు, 30 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గుడుంబా తయారీకి పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.ఈ దాడుల్లో నూగూరు వెంకటాపురం సీఐ ముత్యం రమేష్ , ఎస్సైలు తిరుపతి రావు, తిరుపతి రెడ్డి – వెంకటాపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు...

సొసైటీ చైర్మన్ పదవి విద్యావంతులకు మాత్రమే కేటాయించాలి

జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ డిమాండ్

మంగపేట. ములుగు జిల్లా నవంబర్ 09(సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా మంగపేట సహకార సంఘాల (సొసైటీల) ప్రక్షాళన కోసం జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ గళం విప్పారు. సొసైటీ చైర్మన్ పదవిని కేవలం చదువుకున్న విద్యావంతులకు మాత్రమే కేటాయించాలని ఆయన స్పష్టం చేశారు. గతంలో సొసైటీ పాలకవర్గ అయాం ఆధ్వర్యంలో అభివృద్ధి అనేది బాగా జరిగిందని రైతులు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కానీ ఇప్పుడు కూడా అలాంటి అభివృద్ధే కావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారు. అలాగే గతం లోని



మాక్స్ సెంటర్ల ద్వారా జరిగిన భారీ అవకతవకలను గుర్తుచేస్తూ ఇప్పటికైనా ప్రవేట్ వారికి మాక్స్ సెంటర్లు అప్పగించకుండా సొసైటీ వారికి కానీ లేదా మహిళలల ధ్వారా నడుపుతున్న ఐకేపీ ల వారికి అయిన సెంటర్లు కేటాయించాలని నరేష్ కోరారు .అలాగే కనీసం పదవ తరగతి చదువుకున్న వారికే చైర్మన్ పదవిని ఇస్తేనే బాధ్యతా యుతంగా ఉంటుందని ఆయన తేల్చి చెప్పారు. మాక్స్ సెంటర్ల పేరుతో మిల్లర్లతో కుమ్మక్కై ఏటా కోట్ల రూపాయల అవినీతి జరుగుతున్నా, సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల అమాయకమైన రైతులు నానా ఇబ్బందులు పడుతు న్నారని, వారి కష్టాలను పట్టించుకునే నాథుడే కరువ య్యారని మండిపడ్డారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి, అవినీతికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు తావులేకుండా అర్హత గలవారికే పదవులు కట్టబెట్టాలని డిమాండ్ చేశారు..

నూతన ఎస్సై రఘును మర్యాదపూర్వకంగా కలిసిన పినపాక సర్పంచ్ అరిగేల అలివేలు

పినపాక, నవంబర్ 9.(సూర్యోదయం న్యూస్)

పినపాక మండలం, ఏడుళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రఘును పినపాక గ్రామ సర్పంచ్ అరిగేల అలివేలు, స్థానిక నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సైకు శాలువాతో సత్కరించి అభినం దనలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ మరింత సమర్థవ ంతంగా పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సత్వర న్యాయం అందేలా చర్యలు



తీసుకోవాలని సర్పంచ్ కోరారు.అలాగే ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అసాంఘిక కార్యకలాపాలు, అక్రమాలకు అడ్డుకట్ట వేయడంలో పోలీస్ శాఖకు గ్రామపంచాయతీ తరపున సహకారం అందిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై రఘు బాధ్యతల నిర్వహణలో విజయవంతం కావాలని సర్పంచ్ అరిగేలా అలివేలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల స్వాతంత్ర రెడ్డి, వార్డు మెంబర్ సోంబయిన చిన్న తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల కళ్ళలో వెలుగులు నింపిన దీపావళి..

- విద్యార్థులకు దీపావళి పండగ విశిష్టతను వివరించిన ఉపాధ్యాయుడు కాపుల విజయ్.
- ఎంపీపీ ఎస్ మరికాల కొత్తూరులో ఘనంగా దీపావళి వేడుకలు..

వెంకటాపురం. నూగూరు. ములుగు జిల్లా. నవంబర్ 09 - (సూర్యోదయ వార్త)

– ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ మరికాల కొత్తూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో సందడిగా మారింది. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని తమ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు కాపుల విజయ్ విద్యార్థులకు దీపావళి పండుగ విశిష్టతను, చారిత్రక నేపథ్యాన్ని, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వివరించారు. చెడుపై మంచి, చీకటిపై వెలుగు సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని పండుగలను బాధ్యతాయుతంగా విద్యార్థులతో కలిసి జరుపుకున్నారు. .విద్యార్థుల్లో పండుగల పట్ల అవగాహన



పెంపొందించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను పరిచయం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఉపాధ్యాయుడు తెలిపారు.చదువుతో పాటు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల్లో ఆనందం, సృజనాత్మకత, సామాజిక విలువలను పెంపొందించేలా పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.వెలుగుల పండుగ దీపావళి చిన్నారుల జీవితాల్లో జ్ఞానజ్యోతులను వెలిగిస్తూ, ఆనందాన్ని నింపాలని పాఠశాల తరపున ఉపాధ్యాయుడు కాపుల విజయ్ ఆకాంక్షించారు.





అయ్యప్ప స్వామి భక్తి గీతం ఆవిష్కరణ చేసిన నాగ రమేష్.

మంగపేట,నవంబర్ 9 (సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో గురుస్వామి కర్రీ శ్యాంబాబు రచించి, ఆలపించిన నూతన అయ్యప్ప స్వామి భక్తి గీతాన్ని సోమవారం ఘనంగా విడుదల చేశారు.ప్రజాసేవ నాయకుడు బాడిశా నాగ రమేష్,బిఆర్ఎస్ నాయకులు యడ్లపల్లి నర్సింహారావు,జిల్లా మహిళా నాయకురాలు కొమురం ధనలక్ష్మి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి సంయుక్తంగా పాటను ఆవిష్కరించారు.?ఈ సందర్భంగా నాగరమేష్ మాట్లాడుతూ మన ఏజెన్సీ ప్రాంతంలో ఇంతటి గొప్ప ఆధ్యా త్మిక భావంతో భక్తి శ్రద్ధలతో శ్యామ్ బాబు గీతాన్ని రచించి ఆలపించడం అభినందనీయమని కొనియాడారు.భక్తులలో భక్తి భావాన్ని పెంపొందించేలా ఇలాంటి మంచి ప్రయత్నాలు మరిన్ని రావాలని ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో కర్రీ రామ్మోహన్,చదల వాడ సాంబ శివరావు, కర్రీ శ్రీను,సుధాకర్ రెడ్డి, కొమరం పుల్లారావు, రూప భద్రయ్య, మండల సంతోష్, పాల్గొన్నారు.

అర్జీ లను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి..

మంగపేట ఎంపీడీవో. బద్రు నాయక్..



మంగపేట. ములుగు జిల్లా. నవంబర్ 09 (సూర్యోదయ వార్త. ప్రతినిధి)

ములుగు జిల్లా మంగపేట మండలం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణికి 6 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో. బద్రు నాయక్ తెలిపారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు సమర్పించిన వినతులను అధికారులు స్వీకరించారు. అర్జీలను పరిశీలించి సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేస్తామని ఎంపీడీవో పేర్కొన్నారు.

గిరిజన దర్బార్‌లో 4 దరఖాస్తులు..

- **దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి:**
- **ఐ టి డి ఏ ప్రాజెక్టు ఆఫీసర్ ఏటూరు నాగారం.**



ఏటూరు నాగారం. ములుగు జిల్లా. నవంబర్ 09 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

– ఏటూరు నాగారం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరీతగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకి ప్రాజెక్ట్ అధికారి శ్రీ.లెనిన్ వత్సల్ టోప్పో ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (4) దరఖాస్తులు స్పెషల్ డిప్యూటి కలెక్టర్ ఉ ఇంచార్జ్ ఏ.పి.వో,ఐ.టి.డి.ఏ,ఏటూర్ నాగారం డిప్యూటి డైరెక్టర్ లకు స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది.. గంపోన్ గూడెం గ్రామం మంగపేట మండలం ములుగు జిల్లా నుండి ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా ఇప్పించుట గూర్చి విన్నపము.. మల్లూరు గ్రామం మంగపేట మండలం ములుగు జిల్లా నుండి ఐదవ షెడ్యుల్డ్ ప్రాంతాల పరిధిలో ని మల్లూరు గ్రామ పంచాయతి లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు మరియు ఎస్టి సబ్ ప్లాన్ నిధులను పేసా (పిసా) చట్టం ప్రకారం గ్రామ సభ అనుమతి/తీర్మానాల ద్వారానే వినియోగించేలా చర్యలు తెసుకోనుట గూర్చి విన్నపము. బర్లగూడెం గ్రామం వెంకటాపురం మండలం ములుగు జిల్లా నుండి గిరివికాసం పథకం క్రింద బోర్లకు మోటార్లు మంజూరి చేయుట గూర్చి విన్నపము. ములుగు,వరంగల్,మహబూబాబాద్ జిల్లాల నుండి ఐ.టి.డి.ఏ ఏటూరు నాగారం పరిధిలో ఏజెన్సి జిల్లాలు ములుగు వరంగల్ మహబూబాబాద్ 17 ఏజెన్సి మండలాల పీసా మోబలైజర్లను యదావిధిగా కొనసాగిస్తూ ఖాళీగా ఉన్న గ్రామ పంచయాతిలలో మోబలైజర్లను ఎంపిక చేయుట గూర్చి విన్నపము కార్యక్రమం లో. కే.క్రాంతి కుమార్ డిప్యూటి డి.యమ్.హెచ్.ఓ,ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం టి.నేతాజీ డిప్యూటి తహసిల్దార్ ఆర్.ఓ.ఎఫ్.ఆర్, ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం.పద్మిని ఆర్.సి.ఓ,ములుగు..బ.రమేష్ టెక్నికల్ అసిస్టెంట్ ఇంజనీరింగ్ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం..కొమురం ప్రభాకర్ పేసా కో-ఆర్డినేటర్ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం ఎస్ .జెగన్ మోహన్ రెడ్డప్రిన్సిపాల్ ఆర్ ఐ టి ఐ ఏటూరునాగారం . ఎల్.శంకర్ టి.ఎస్.ఆర్.టి.సి. మేనేజర్ ఏటూర్ నాగారం . సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవి ఆదివాసీ వ్యక్తికే ఇవ్వాలి..

కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఆదివాసి విద్యార్థి సంఘం. నాయకులు.

ఏటూరు నాగారం. ములుగు జిల్లా. నవంబర్ 09(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)





భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 ప్రకారం గుర్తింపు పొందిన నిజమైన ఆదివాసీ (షెడ్యూల్డ్ తెగల) సమాజానికి చెందిన వ్యక్తికే ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవిని కేటాయించాలని ఆదివాసీ విద్యార్థి సంఘం తరపున కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, అస్తిత్వం, జల్, జంగల్, జమీన్ పరిరక్షణ కోసం ఏర్పాటైన ఎస్టీ కమిషన్‌కు ఆదివాసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి నాయకత్వం వహించాలి.నేటికీ ఆదివాసీ సమాజం భూమి హక్కులు, అటవీ హక్కులు, విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటోంది. ఈ సమస్యల పరిష్కారానికి ఆదివాసీ సమాజం నుంచి వచ్చిన అనుభవజ్ఞుడైన నాయకుడిని చైర్మన్‌గా నియమించడం అత్యంత అవసరం.మా ప్రధాన డిమాండ్లు:ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవిని రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 ప్రకారం గుర్తింపు పొందిన షెడ్యూల్డ్ తెగల వ్యక్తికే ఇవ్వాలి.ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, హక్కులపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తికి ప్రాధాన్యత ఇవ్వాలి.ఆదివాసీ హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఉద్యమకారులు, మేధావులు, నాయకులకు తగిన గుర్తింపు కల్పించాలి.ఎస్టీ కమిషన్‌లో ఆదివాసీ సమాజానికి సముచిత ప్రాతినిధ్యం కల్పించాలి.కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ సమాజం యొక్క న్యాయమైన డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకొని ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవిని ఆదివాసీ వ్యక్తికే కేటాయించాలని కోరుతున్నాం.ఆదివాసీ హక్కులు కాపాడాలి.ఆదివాసీ నాయకత్వాన్ని గౌరవించాలి!జై ఆదివాసీ!జల్ జంగల్. జమీన్!దివాసీ విద్యార్థి సంఘం (ఏ ఎస్ యు) ఆదివాసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి ములుగు జిల్లా అధ్యక్షులు దబ్బగట్ల శ్రీకాంత్ సంఘాలుగమనిక: భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 షెడ్యూల్డ్ తెగల గుర్తింపునకు సంబంది. ంచినది. ఆర్టికల్ 338లో జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (ఎన్ సి ఎస్ టి) ఏర్పాటుకు సంబంధించినది...

బాధిత కుటుంబాలకు పరామర్శలు ఆర్థిక సహాయాలు..

ఒక్కో కుటుంబానికి 5 వేల చొప్పున రూ,25 వేలు సహాయం.

,మంగపేట,నవంబర్ 9- (సూర్యోదయ వార్త ప్రతినిధి)

– ములుగు జిల్లా మంగపేట మండలం లోని పలు గ్రామాల్లో చనిపోయిన బాధిత కుటుంబాలను సోమ వారం ములుగు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి,శ్రీ రామ కృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ బిఆర్ ఎస్ పార్టీ నాయకుల తో కలిసి వెళ్లి పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు.ప్రొద్మూర్ లో షారుక్,మల్కపల్లి నరేష్,గంపోనిగూడెంలో పోగు సమ్మయ్య పూరేడుపల్లిలో కొప్పుల విజయలక్ష్మి మోట్లగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ సోదరుడు కుడుముల శ్రీనివాస్ మృతి చెందాగా వారి కుటుంబాన్ని



పరామర్శించారు.అనంతరం నిమ్మగూడెం గ్రామానికి చెందిన సామాజక నాయకుడు మద్దెల వెంకటేశ్వర్లు తండ్రి చంద్రయ్య మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.చింతకుంట గ్రామంలో కుంజా సుమంత్ ఇటీవల అనారోగ్యంతో చని పోగా దశదిన కర్మ ల నిమిత్తం రూ 5000/- ఆర్థిక సహాయం అందించారు .ఈ కార్య క్రమంలో ములుగు జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి,జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఖుర్బాన్ ఆలీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నూనె లింగయ్య,పూజారి శ్రీనివాస్,ఎండి అయాబ్,కోరెం నర్సింహులు,అష్టల్,హైదర్ బుట్టో,సత్తర్ పాషా,దేవేందర్,గోపాల్,కోరం నగేష్ ,సంపత్ రెడ్డి కొమరం వెంకటేశ్వర్లు,అజ్జుమునిగేలా మహేష్,మండల సంతోష్ వివిధ గ్రామాల గ్రామకమిటీ అధ్యక్షులు కొమరం పుల్లారావు, సోయం ఈశ్వర్, కొప్పుల మాణిక్యం, రూపభద్రయ్య,మునిగేలా సాంబుల్,యూత్ నాయకులు హైమద్, కొమరం బాలకృష్ణ, అలీముద్దీన్, దిలీప్,సోషియల్ మీడియా వారియర్స్ గుడివాడ శ్రీహరి, మునిగేలా నరేష్, పాల్గొన్నారు.

మంగపేట నూతన ఎస్‌హెచ్‌ఓ మధుకర్‌ను కలిసిన ఆదివాసి నాయకపోడు సేవా సంఘం నాయకులు

మంగపేట. ములుగు జిల్లా . నవంబర్ 09 (సూర్యోదయ వార్త)



ములుగు జిల్లా మంగపేట పోలీస్ స్టేషన్‌కు నూతనంగా నియమితులైన స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్ హెచ్ ఓ) మధుకర్ ను సోమవారంఆదివాసి నాయక పోడు సేవా సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆదివాసి నాయకపోడు సేవా సంఘం మండల అధ్యక్షులు చాదా శేఖర్ మాట్లాడుతూ మంగపేట పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా నూతన బాధ్యతలు చేపట్టిన మధుకర్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు సమానంగా సేవలందిస్తూ,ప్రజలకు అందుబాటులో ఉంటూ,మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అంకితభావంతో కృషి చేయాలని కోరారు.ప్రజలు,పోలీస్ శాఖ మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకపాడు సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చాదా మల్లయ్య, రాష్ట్ర నాయకులు బొడ్డు సుధాకర్, జిల్లా నాయకులు పెద్ది సతీష్, మండల నాయకులు పోలం తిరుపతి, గోపాల లక్ష్మణ్, గోపాల పుల్లయ్య, లొట్టి వెంకట్ నారాయణ, పెద్దల నరేష్, పెద్దల దేవేందర్, గ్రామ నాయకులు బొల్లె యాకయ్య, బొందిలా కిరణ్, గంప పాషా, సింగ రవీందర్, సింగ నరసింహారావు, బొడ్డు పద్మారావు, గోపాల నరేష్, బొల్లి వెంకటేశ్వర్లు, బొడ్డు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

భూ రీ సర్వేలో ప్రభుత్వ భూముల్లో ఉన్న గిరిజనేతరులను తొలగించాలి

ప్రజావాణిలో వినతి పత్రం అందించిన ఆదివాసీ నవనిర్మాణ సేన నాయకులు

వాజేడు. ములుగు జిల్లా. నవంబర్ 09

– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే ద్వారా గిరిజనేతరుల కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలి.అనుభవదారి కాలమ్ నుండి వారి పేర్లు తొలిగించి అనుభవదారి కాలమ్ లో ప్రభుత్వం అని నమోదు చేయలి.అక్రమంగా ప్రభుత్వ భూముల్లో ఉన్న గిరిజనేతరుల పైన ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేయలి.ప్రజావాణిలో వినతి పత్రం అందించిన ఆదివాసీ నవనిర్మాణ సేన నాయకులు. వాజేడు మండలంలో ప్రభుత్వం చేపడుతున్న రెవిన్యూ రీ సర్వే లోపభూయిష్టంగా ఉందని, ఆదివాసీనవనిర్మాణ సేన నాయకులు సోమవారం గ్రీవెన్స్ డే లో అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏజెన్సీ భూ చట్టాలు అయిన 1917, 1/59, 1/70 చట్టాలను పూర్తిగా ఉల్లంఘించేదిగా ఉన్నది.ఈ సర్వే ద్వారా గిరిజనేతరుల కబ్జాలో అక్రమంగా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించే సర్వే చేసి సరిహద్దులు ఏర్పాటు చేసి, గుర్తించిన ప్రభుత్వ భూముల్లో గిరిజనేతరులు





అనుభవ దారులుగా ఉన్నట్టుగా రికార్డ్స్ లో పొందు పరచడం చేస్తున్నారు.పట్టాలు మీరు వారికీ ఇవ్వక పోవచ్చు కానీ వారు సాగులో ఉన్నట్టుగా గుర్తించినట్టు అవుతున్నది.ఇది 1917,1/59,1/70 భూమి చట్టాలను మాత్రమే కాదు కోనేరు రంగారావు సిఫారస్సులను సైతం నేరుగా ఉల్లంఘించినట్టు అవుతుంది. పైన తెలిపిన చట్టాలు గిరిజనేతరులకు ఎటువంటి భూమి హక్కులు లేవు అని చెప్తున్నాయి.కోనేరు రంగారావు సిఫారస్సులు షెడ్యూల్ ఏరియాలో ఉన్న ప్రతి గుంట భూమి గిరిజనులదే అని చెప్పడం జరిగింది. అలాగే సమతా వర్సెస్ స్టేట్ అఫ్ ఆంధ్రప్రదేశ్ కేసులో గౌరవ సుప్రీమ్ కోర్టు గిరిజనేతరుల కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని తెలపడం జరిగింది.కావునా రీ సర్వ్ ద్వారా గిరిజనేతరుల కబ్జాలో ఉన్న ప్రతి గుంట భూమిని గుర్తించి అనుభవదారుల రికార్డు నుండి వాళ్ళను తొలిగించి,ఆ కాలమ్ లో ప్రభుత్వం అని పొందు పర్చండి.అలాగే అక్రమ భూ కబ్జా దారులు అయిన గిరిజనేతరుల పైన క్రిమినల్ మరియు,ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేయగలరు.తద్వారా షెడ్యూల్ ప్రాంతం చట్టాలను గౌరవించినట్టు అవుతుంది. లేని యడల ఆదివాసీ నవనిర్మాణ సేన నుండి ప్రభుత్వం పైన న్యాస్థానాన్ని ఆశ్రయిస్తామని ఈ వినతి పత్రంలో పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నవ నిర్మాణ సేన ములుగు జిల్లా అధ్యక్షుడు ఎట్టి విద్యాసాగర్, ఏ ఎన్ ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా ప్రతినిధి పాయం అజయ్, మండల కార్యదర్శి తల్లడి ప్రసాద్, నాయకులు తల్లడి నానిబాబు,ప్రకాశ్,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు..

స్వేరో ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరించిన నాగ రమేష్

మంగపేట, నవంబర్ 9- (సూర్యోదయ వార్త. ప్రతినిధి)

– హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో ఈనెల నవంబర్ 22 న జరగబోయే స్వేరో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి బాడిష నాగ రమేష్ ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా స్వేరో అధ్యక్షుడు వావిలాల రవితేజ మాట్లాడుతూ జ్ఞాన సమాజ నిర్మాణంలో స్వేరోల పాత్ర కీలకమని, జ్ఞాన సమాజ నిర్మాణమే స్వేరోల లక్ష్యమని స్వెరో ఆత్మీయ సమ్మేళనం ను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా నాయ ంకురాలు కొమురం ధనలక్ష్మి నాయకులు జిల్లా యువ నాయకులు రావిలాల కిషోర్ కుమార్,వాజేడు మండల అధ్యక్షుడు తిప్పనపల్లి అనంత్, స్వేరో కొమురం పుల్లారావు, నితిన్, వికాస్,రమేష్,సంతోష్, ప్రదీప్, సుశాంత్, శ్రీను, పాల్గొన్నారు..



తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రజల కోసం...

రామప్ప ఆలయాన్ని సందర్శించిన ఇంగ్లాండ్ దేశస్తులు..

వెంకటాపూర్. ములుగు. నవంబర్ 09 (సూర్యోదయ వార్త . ములుగు ప్రతినిధి)



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట లోని ప్రపంచ ప్రసిద్ధి రామప్ప దేవాలయాన్ని సోమవారం ఇంగ్లాండ్ కు చెందిన సోఫీ సందర్శించారు. రామలిం గేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ ద్వారా ఆలయ చరిత్ర శిల్ప సంపద గురించి తెలుసుకున్నారు. రామప్ప శిల్పాలు. అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. అనంతరం రామప్ప చెరువులో షికారు చేశారు.

సేంద్రియ వ్యవసాయం తోనే ఆరోగ్యం..

ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్. రఘు.



వాజేడు. ములుగు జిల్లా. నవంబర్ 09 (సూర్యోదయ వార్త)

– రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పాటించాలని జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ రఘు సూచించారు. ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో రైతు వేదికలో సోమవారం వ్యవసాయ శాఖ ఆత్మ ఆధ్వర్యంలో రసాయన ఎరువులను సమతుల్యంగా వినియోగించడంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆత్మ కమిటీ చైర్మన్ రఘు మాట్లాడుతూ. మానవ శరీరానికి ఆహారం ఎంత అవసరమో భూమికి పోషకాలు అంతే అవసరమని అన్నారు. పశువుల ఎరువు. జీవామృతంతో సాగు చేస్తే ఆరోగ్యకరమైన పంటలు పండుతాయి అని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఏవో వాజిద్ తదితరులు పాల్గొన్నారు..

జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణే టీజేఎంయూ లక్ష్యం..

స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులు యూనియన్‌లో చేరాలి

ీజేఎంయూ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు జీ.

రామలక్ష్మణ్ పిలుపు



చర్ల, నవంబర్ 9(సూర్యోదయ వార్త న్యూస్) :

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉండి సంఘటిత పోరాటం చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ (టీజేఎంయూ) భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు జి. రామలక్ష్మణ్ పిలుపునిచ్చారు. సోమవారం చర్ల మండలంలోని స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, అక్రమ కేసులు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్లు, ఇంటి స్థలాల సాధన కోసం టీజేఎంయూ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. జర్నలిస్టులందరూ యూనియన్‌లో సభ్యత్వాలు తీసుకొని ఐక్యంగా ముందుకు సాగాలని, ప్రతి సభ్యుడికి యూనియన్ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సామల ప్రవీణ్ మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పత్రికలు, హోదాలు, స్థాయిల పేరుతో జర్నలిస్టుల మధ్య తారతమ్యాలు సృష్టిస్తూ ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. జర్నలిస్టుల మధ్య ఉన్న విభేదాలను కొందరు అధికారులు, ప్రజాప్రతినిధులు, వ్యాపార వర్గాలు తమకు అనుకూలంగా ఉపయోగించుకుంటూ ప్రజా సమస్యలపై నిజాయితీగా పనిచేసే జర్నలిస్టులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని పేర్కొన్నారు. జర్నలిస్టుల మధ్య ఐక్యత లోపించడం వల్ల వారి హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా పోతున్నాయని, ఈ పరిస్థితులను అధిగమించాలంటే అందరూ ఒకే వేదికపైకి వచ్చి సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. టీజేఎంయూ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు ఐ. ప్రభాకర్ నాయకత్వంలో ఐదేళ్ల క్రితమే యూనియన్‌లో కొనసాగాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులంతా టీజేఎంయూలో చేరి యూనియన్ బలోపేతానికి సహకరించాలని కోరారు. చర్ల మండల జర్నలిస్టుల సమస్యలను జిల్లా, రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని జి. రామలక్ష్మణ్‌ను కోరారు. అలాగే సారపాక, తాళ్లగొమ్ములో నిర్వహించనున్న టీజేఎంయూ రెండో మహాసభలో చర్ల మండల అధ్యక్ష పదవిని స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులకు కేటాయించి, సభ్యులందరి సమక్షంలో ఏకగ్రీవంగా అధ్యక్షుడిని ఎన్నుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన జి. రామలక్ష్మణ్ మాట్లాడుతూ.. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఇంటి స్థలాలు, వారి పిల్లలకు పాఠశాలల్లో ఉచిత విద్యా సదుపాయాలు కల్పించడంతో పాటు అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ డిమాండ్ల సాధన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు టీజేఎంయూ సిద్ధంగా ఉందన్నారు. స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులకు యూనియన్ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు టీ. రమణ, కోశాధికారి డీ. విష్ణు, ఆర్గనైజింగ్ సెక్రటరీ జీ. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అనుబంధాల వెలుగులు..
వృద్ధుల జీవితాల్లో దీపావళి ఆనందాలు!

జ్యోతి వృద్ధాశ్రమంలో ఏఎండీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేడుకలు



కొత్తగూడెం, (సూర్యోదయ వార్త)

కొత్తగూడెంలోని జ్యోతి అనాథ వృద్ధాశ్రమంలో ఏఎండీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదిల్ దీపావళి సంబరాలు నిర్వహించారు. వృద్ధులతో కలిసి టపాసులు పేల్చి, నూతన వస్త్రాలు పంపిణీ చేసి పండుగ ఆనందాలను పంచుకున్నారు. కుటుంబాలకు దూరంగా ఉంటున్న వృద్ధుల ముఖాల్లో చిరునవ్వులు నింపారు. వృద్ధాప్యంలో పెద్దలకు విలాసాలు, ఖరీదైన బహుమతుల కంటే కుటుంబ సభ్యుల ఆప్యాయత, పలకరింపులే ముఖ్యమని ఆదిల్ పేర్కొన్నారు. వృద్ధులను కుటుంబ సభ్యులుగా భావించి ప్రేమాభిమానాలు పంచుకోవాలని, ప్రతి వృద్ధుడు గౌరవంగా, ఆత్మీయతతో జీవించే సమాజం నిర్మించాలని ఆకాంక్షించారు.

పది జన్మలెత్తినా కేటీఆర్.. రేవంత్ కాలేడు!

మొదటి పేజీ తరువాయి

కొడంగల్‌కు కృష్ణా జలాలను తీసుకొచ్చి రైతుల పొలాలను సస్యశ్యామలం చేస్తానని ప్రకటించారు. ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలు దశాబ్దాలుగా సాగునీరు, ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బూర్గుల రామకృష్ణారావు కాలం నుంచి ఎంతోమంది నాయకులు ఈ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహించినప్పటికీ వలసలు ఆగలేదన్నారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తికాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తమ కష్టాలు తీరుతాయని భావించి కేసీఆర్‌కు ప్రజలు మద్దతిచ్చారని, అయితే ముఖ్యమంత్రి అయ్యాక ఆయన పాలమూరు ప్రజల ఆకాంక్షలను పక్కనపెట్టి గజ్వేల్‌కు వెళ్లిపోయారని విమర్శించారు. గత పదేళ్లలో పాలమూరు అభివృద్ధిని ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని సీఎం ఆరోపించారు. కేసీఆర్ హయాంలో రూ.8.11 లక్షల కోట్ల అప్పులు చేసి చివరకు ఫామ్‌హౌస్‌కు పరిమితమయ్యారని విమర్శించారు. తమ ప్రభుత్వానికి అబద్ధాలు చెప్పే అలవాటు లేదని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని వ్యాఖ్యానించారు. పాలమూరు ప్రాంతానికి సాగునీరు అందించే ప్రయత్నాలను అడ్డుకోవడం సరికాదన్నారు. కొడంగల్ నియోజకవర్గానికి కృష్ణా జలాలను తీసుకురావడమే తన ప్రధాన లక్ష్యమని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి కృష్ణా జలాలను కొడంగల్‌కు తీసుకొచ్చి బీడు భూములను పచ్చని పంట పొలాలుగా మారుస్తానని పోలేపల్లి ఎల్లమ్మతల్లి సాక్షిగా ప్రమాణం చేశారు. రైతులకు సాగునీరు అందించడంలో రాజీపడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఒకప్పుడు కొడంగల్ ప్రాంత విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ఇతర జిల్లాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని సీఎం గుర్తుచేశారు. ఇప్పుడు ఆ పరిస్థితిని మార్చేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని చెప్పారు. నియోజకవర్గంలో రూ.9 వేల కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. కొడంగల్‌ను విద్యా కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. విద్య, సాగునీరు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. 2023లో కొడంగల్ ప్రజల ఆశీస్సులతో తన ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకునే అవకాశం లభించిందని రేవంత్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా ప్రజల కోసం పనిచేస్తున్నానని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తనకు ముఖ్యమని స్పష్టం చేశారు. కొడంగల్ ప్రజలు తనకు అండగా నిలిచారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల భారం తమ ప్రభుత్వంపై పడిందని సీఎం విమర్శించారు. గడిచిన 34 నెలల్లో రూ.2 లక్షల కోట్లకు పైగా వడ్డీలు చెల్లించినట్లు పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. 2024 జనవరి 1 నుంచి ప్రతి నెలా ఒకటో తేదీన 11 లక్షల మంది ఉద్యోగుల ఖాతాల్లో వేతనాలు జమ చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూనే సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. కొడంగల్ ప్రజల అండదండలు ఉన్నంతకాలం ఎవరినైనా ఎదుర్కొనే ధైర్యం తనకు ఉందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. "కొడంగల్ ప్రజలు నా వెనుక ఉంటే ఢిల్లీలో మోదీనైనా, రాష్ట్రంలో కేడీనైనా ఎదుర్కొంటా" అని వ్యాఖ్యానించారు. ప్రజల మద్దతే తనకు అసలైన బలమని పేర్కొన్నారు. సంక్రాంతి తర్వాత 'ప్రజాబలం' పేరుతో ప్రజల్లోకి



వస్తామని ప్రకటించారు. ప్రజల మద్దతుతో రాజకీయంగా బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తామని చెప్పారు. ఆ ప్రజాబలం ముందు ప్రత్యర్థులు నిలవలేరని ధీమా వ్యక్తం చేశారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తా

జర్నలిస్టులు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని సీఎం భరోసా ఇచ్చారు. వారి సమస్యలను పరిష్కరించే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. మూడు రోజుల కొడంగల్ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి, లగచర్ల బహిరంగ సభ అనంతరం రోడ్డు మార్గంలో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు.

రాష్ట్ర అభివృద్ధికి కీలక కేంద్రంగా కొడంగల్

- పారిశ్రామిక, విద్య, వైద్య, సాగునీటి రంగాల అభివృద్ధికి సీఎం ప్రణాళికలు
- లక్షలాదిమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా పారిశ్రామిక కారిడార్లు
- లగచర్ల రైతు బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



హైదరాబాద్, నవంబర్ 9


తరతరాలుగా వెనుకబాటుకు గురైన పాలమూరు ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ కొడంగల్‌ను రాష్ట్రానికే కీలక పారిశ్రామిక, విద్య, వైద్య కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టితో ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలు భవిష్యత్తులో లక్షలాదిమంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నాయని చెప్పారు. కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేటలో లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్‌లో సోమవారం ఏర్పాటు చేసిన రైతు బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి పాల్గొన్న భట్టి విక్రమార్క ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. పాలమూరు జిల్లా అందులోనూ కొడంగల్ నియోజకవర్గం దశాబ్దాలుగా వెనుకబాటుకు గురైందని, అలాంటి ప్రాంతానికి చెందిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం కొడంగల్ ప్రజల అదృష్టమని అన్నారు. ముఖ్యమంత్రి తన సొంత ప్రాంత అభివృద్ధికి మాత్రమే కాక ఈ ప్రాంత భవిష్యత్తు తరాల జీవితాల్లో వెలుగులు నింపేలా సమగ్ర అభివృద్ధి ప్రణాళికను రూపొందించి కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకుంటున్నారని ప్రశంసించారు. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి గంట వ్యవధిలో కొడంగల్‌కు చేరుకునేలా రహదారి సదుపాయాలను అభివృద్ధి చేయడంతోపాటు, ఈ ప్రాంతాన్ని అంతర్జాతీయ పెట్టుబడులకు అనువైన పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. కొడంగల్‌లో మడు వేల ఎకరాలు, పరిగిలో రెండు వేల ఎకరాలు, సీతారాంపూర్, చందనవెల్లి ప్రాంతాలను కలుపుకుని సుమారు ఐదు వేల ఎకరాల్లో పారిశ్రామికాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ఈ ప్రాంతానికి భారీ పెట్టుబడులు తరలివచ్చేలా, పరిశ్రమల స్థాపన ద్వారా లక్షలాదిమందికి ఉద్యోగావకాశాలు కల్పించేలా ముఖ్యమంత్రి ముందుచూపుతో అడుగులు వేస్తున్నారన్నారు.

ఎడ్యుకేషన్ హబ్‌గా కొడంగల్ అభివృద్ధి

పారిశ్రామిక అభివృద్ధితోపాటు విద్యారంగానికి ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని భట్టి విక్రమార్క తెలిపారు. మెడికల్ కాలేజీ, ఇంజినీరింగ్ కాలేజీ, పాలిటెక్నిక్, ఐటీఐ, మహిళా డిగ్రీ కళాశాల, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, తెలంగాణ పబ్లిక్ స్కూల్ వంటి విద్యాసంస్థల ఏర్పాటుతో కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. స్థానిక విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అన్ని స్థాయిల్లో విద్యా సదుపాయాలు అందుబాటులోకి తీసుకొస్తున్నారన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాల ద్వారా పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే బాధ్యతను ప్రజా ప్రభుత్వం తీసుకుంటోందని తెలిపారు. కొడంగల్ ప్రాంత అభివృద్ధిలో సాగునీటి వసతులకు కూడా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కృష్ణా నది నుంచి జూరాల ప్రాంతం ద్వారా నీటిని ఎత్తిపోసి మక్తల్, నారాయణపేట, కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా సుమారు లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. వ్యవసాయానికి మాత్రమే కాక భవిష్యత్తులో ఏర్పాటు కానున్న పారిశ్రామిక సంస్థలకు కూడా నిరంతర నీటి సరఫరా ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారని చెప్పారు. నీటి వసతి, విద్యా సదుపాయాలు, పారిశ్రామిక మౌలిక వసతులు సమాంతరంగా అభివృద్ధి చెందితే కొడంగల్ ప్రాంతం రాష్ట్రంలోనే అత్యంత కీలకమైన అభివృద్ధి కేంద్రంగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. అర్హులైన పేదలకు సన్నబియ్యం పంపిణీ, 27 లక్షల మంది విద్యార్థులకు ఉదయం అల్పాహార పథకం వంటి వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. దేశంలో మరెక్కడా లేని విధంగా పేదల సంక్షేమం, విద్య, ఉపాధి, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. కొడంగల్ ప్రాంత ప్రజలతో దీపావళి వేడుకల్లో పాల్గొనడంతోపాటు వారి జీవితాల్లో శాశ్వత వెలుగులు నింపేలా వేల కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రివర్గ సహచరుల తరఫున, ప్రజల తరఫున అభినందనలు తెలియజేస్తున్నానని భట్టి విక్రమార్క అన్నారు. ముఖ్యమంత్రి సంకల్పం రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేస్తుందని స్పష్టం చేశారు.

రెండో విడత జనగణనకు షెడ్యూల్ ఖరారు!

- రెండో విడత జనాభా లెక్కింపునకు షెడ్యూల్ విడుదల
- జనవరి 10 నుంచి 24 వరకు స్వీయ నమోదుకు అవకాశం
- జనవరి 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు ఇంటింటి సర్వే
- మార్చి 1 నుంచి 5 వరకు తప్పులు, మార్పుల సవరణ
- 2027 మార్చి 1 అర్ధరాత్రే జనగణనకు ప్రామాణిక సమయం
- జీఓ 155 జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. అధికారులకు కీలక ఆదేశాలు



హైదరాబాద్, నవంబర్ 9.

తెలంగాణలో జనగణన-2027 రెండో విడత నిర్వహణకు ముహూర్తం ఖరారైంది. రాష్ట్రవ్యాప్తంగా జనాభా లెక్కింపు చేపట్టేందుకు ప్రభుత్వం అధికారిక షెడ్యూల్‌ను ప్రకటించింది. వచ్చే ఏడాది జనవరి 10 నుంచి స్వీయ నమోదు ప్రక్రియ ప్రారంభం కానుం డగా, జనవరి 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు ఇంటింటి సర్వే నిర్వహించనున్నారు. అనంతరం మార్చి 1 నుంచి 5వ తేదీ వర కు వివరాల్లో తప్పులు, మార్పులను సరిచేసేందుకు అవకాశం కల్పించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ జీఓ నంబర్ 155ను జారీ చేసింది. కేంద్ర హోంశాఖ పరిధిలోని రిజిస్ట్రార్ జనరల్, జనగణన కమిషనర్ కార్యాలయం అక్టోబర్ 30న విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉత్తర్వులను రాష్ట్ర గెజెట్‌లో పునఃప్రచురించింది. జనగణనను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసేందుకు అన్ని జిల్లాల్లో అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించింది. జనగణన ప్రక్రియలో భాగంగా ప్రజలు తమ కుటుంబ, వ్యక్తిగత వివరాలను స్వయంగా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక అవకాశం కల్పించారు. జనవరి 10 నుంచి 24వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో స్వీయ నమోదు చేసుకోవచ్చు. ఇంటింటి సర్వే ప్రారంభానికి ముందే తమ వివరాలను నమోదు చేసుకునేందుకు ఈ సదుపాయం ఉపయోగపడనుంది. డిజిటల్ విధానంలో జనాభా లెక్కింపును నిర్వహించడంలో భాగంగా ఈ ఏర్పాట్లు చేస్తున్నారు. స్వీయ నమోదు ప్రక్రియ ముగిసిన వెంటనే జనవరి 25 నుంచి క్షేత్రస్థాయిలో జనాభా లెక్కింపు ప్రారంభం కానుంది. ఇందుకోసం నియమించిన గణకులు ఇంటింటికీ వె ళ్లి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించనున్నారు. ఈ ప్రక్రియ ఫిబ్రవరి 28 వరకు కొనసాగనుంది. రాష్ట్రంలోని పట్టణాలు, గ్రామాలు, మారుమూల ప్రాంతాల్లోనూ జనాభా లెక్కింపును సమగ్రంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేపట్టనున్నారు. ఇంటింటి సర్వే పూర్తయిన తర్వాత నమోదైన వివరాల్లో పొరపాట్లు, మార్పులు, మిగిలిపోయిన సమాచారాన్ని సరిచేసేందుకు ప్రత్యేక గడువు కేటాయించారు. మార్చి 1 నుంచి 5వ తేదీ వరకు ఈ ప్రక్రియ కొనసాగనుంది. జనాభా లెక్కింపులో ఎలాంటి వివరాలు మిగిలిపోకుండా చూడటంతోపాటు సేకరించిన సమాచారంలో అవసరమైన సవరణలు చేపట్టేందుకు ఈ గడువు ఉపయోగపడనుంది. జనగణన-2027లో అత్యంత కీలకమైన ప్రామాణిక తేదీని కూడా ప్రభుత్వం ఖరారు చేసింది. 2027 మార్చి 1వ తేదీ అర్ధ రాత్రి 12 గంటలను జనాభా లెక్కింపునకు ప్రాతిపదికగా నిర్ణ యించింది. ఆ సమయానికి సంబంధించిన జనాభా వివరాలను అధికారిక లెక్కల్లో పరిగణనలోకి తీసుకోనున్నారు. దేశవ్యాప్తంగా జనాభా గణనలో ఏకరూపత ఉండేలా ఈ ప్రామాణిక సమయాన్ని నిర్దేశించారు. జనగణన ప్రక్రియను మరింత సమర్థంగా నిర్వహించేందుకు డిజిటల్ విధానానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రజలు స్వయంగా వివరాలను నమోదు చేసుకునే సదుపా యంతోపాటు క్షేత్రస్థాయిలో సమాచార సేకరణను సులభతరం చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. జనాభా లెక్కింపులో పార దర్శకత, కచ్చితత్వం ఉండేలా అవసరమైన సాంకేతిక ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం సూచించింది. గణకులకు అవసరమైన శిక్షణ, సాంకేతిక సహాయం, క్షేత్రస్థాయి సమన్వయంపై అధికారు లు దృష్టి సారించనున్నారు. జనగణన నిర్వహణలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. జీహెచ్ఎంసీ కమిషనర్, అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేసింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సర్వే నిర్వహణకు అవసరమైన సిబ్బంది, ఇతర ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించింది. నిర్దిష్ట షెడ్యూల్ ప్రకారం జనాభా లెక్కింపును పూర్తి చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుందని పేర్కొంది. జనాభా లెక్కింపు ప్రభుత్వ విధానాల రూపకల్పనలో అత్యంత కీలకమైన ప్రక్రియ. జనాభా పెరుగుదల, కుటుంబాల సంఖ్య, సామాజిక, ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన సమాచారాన్ని విశ్లేషించేందుకు జనగణన వివరాలు ఉపయోగపడతాయి. విద్య, వైద్యం, గృహనిర్మాణం, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల ప్రణాళికలకు జనాభా గణాంకాలు ముఖ్యమైన ఆధారంగా నిలుస్తాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో రెండో విడత జనగణనను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.